# 4. అశ్వగండం

ఇనస్పెక్టరు నందకిశోరరావు. మిత్రుడు సింహాద్రిరావు పొద్దుటి పూట ఉపాధ్యాయుడు తెచ్చియిచ్చే కాఫీ ఫలహారాలకోసం ఆత్రపడుతున్నారు. వాళ్ళు తేగా మిత్రులిద్దరూ రుచిచూశారు. ఇనస్పెక్టరు లేచివెళ్ళి ఏవో ఆఫీసుకాగితాలు చూసుకొంటున్నాడు.

సింహాద్రిరావు చాపమీద నడుంవాల్చి. బీడీ ముట్టించాడు. నిన్నటి ఘటన — అంటే, బండి బోల్తాపడ్డవిషయం జ్ఞాపకంరాగా అతనిఒళ్లు జలదరించింది. బాడి పేరుచెప్పితే గాభరాపడుతున్నాడు. "ఏదో నా పెళ్ళాం అదృష్టంబాగుంది. పిల్లలమాటలకేమి రెక్కలువస్తే వాళ్ళంతట వాళ్ళే బతుకుతారు. దాని మెడలో తాడు బలమే [illegible]గండంనుంచి కాపాడిందని ఢంకామీద దెబ్బకొట్టి చెప్పవచ్చు. [illegible]టే అప్పుడే ఇది రెండో రోజు. ఒకవేళ ఆ బండి తిరగబడి పోయినపుడు, నా నడుంకనక విరిగి పోయుంటే, ఇహ వీడి నెక్కడ మోసుకెళ్లగలమని. వీళ్ళు ఆ అడవిలో అక్కడేపారవేసివుండేవారు. రాత్రిఏ పెద్దపులోదారినపోతూ, నరవాసనతగిలి, పుటుక్కునవచ్చి గుటకాయిస్వాహా చేసేసేది. దానికేమ దయాదాక్షిణ్యమా? నరమానవులకే లేనిది. దానికా ఇహవచ్చింది. నా పిల్లలు దిక్కులేని పక్షు లయిపోయుందురు. ఇంతకీ నాకు భూమిమీద నూకలున్నాయి. కాబట్టే తప్పిపోయింది. సధ్యా చెప్పవచ్చిందేమంటే — ఈ అడివిలో దిక్కా మొక్కా? అంచేత జన్మజన్మాలకీ బండి యెక్కదలచుకోలేను. దానికంటే పెద్దపులే నయం! అది చంపేస్తే ఒకమాటు పీడ వదిలి పోతుంది. మరి యిదో ఏ నడుమో విరిగిందంటే, తీసుకుతీసుకు చావాలి!" అని మనస్సులో విచారించి "ఏమిటి సాధనం?" అని సతమత మవుతున్నాడు. ఇంతటిలో ఏదో గుర్రపు సకిలింత చెవినిబడింది. విచిత్రపడి వీధిలోకి వెళ్ళి చూశాడు. గుర్రంమీద ఒక బాటసారి వెళుతున్నాడు. అతని

ప్రయాణాలలో తమరు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. రాత్రి ప్రయాణాలు చెయ్యవద్దండి బాబూ! సాయంత్రం పడేటప్పటికి ఏదో ఒక ఊరు చేరుకోవాలండి అయ్యా! ఏముందండి ఈ పెదవ అడవికి! ఎంతకావాలండి మనకి" అన్నాడు మూడో ఉపాధ్యాయుడు.

"ఆఁ. సాయంత్రం పడేటప్పటికే పెద్దపులులు విహారానికి బయలుదేరతాయంటావు! ఇన్నాళ్లూ ఒకళ్ళూ చెప్పలేదేమిటయ్యా, ఇంత మందీ ఉండి! ఇప్పటికేనా నువ్వు బుద్ధిమంతుడివి కాబట్టి చెవిని పడవేశావు!" అన్నాడు సింహాద్రిరావు అతన్ని చాల మెచ్చుకొంటూ.

ఇంతలో ఆ వెళ్ళిన ఇద్దరు ఉపాధ్యాయులు తిరిగివచ్చారు.

"తమకి బండి సిద్ధంగా ఉంచామండి", అన్నాడు మూడో మేస్టరు ఇన్స్పెక్టరుతో.

"ఎద్దులేమిటి లెండి, బలే ఎద్దులు?" అన్నాడు రెండో ఉపాధ్యాయుడు.

"నామాట ఏం చెప్పావు? రెండుకాళ్ల రథం మీదేనా బయలుదేరి రావడం" అన్నాడు సింహాద్రిరావు మొదటి మేస్టరుతో.

"తమకి తట్టు సిద్ధంగానే ఉందండి" అన్నాడు మొదటి మేస్టరు.

"అదేమిటయ్యోయ్" అని ఆశ్చ[illegible]యాడు ఇన్స్పెక్టరు.

"ఇవాళ దొరగారు గుర్రంమీద [illegible] బయలుదేరి రారుట. నాకూ ఇందాకే తెలిసింది?" అన్నాడు సింహాద్రిరావు.

ఉపాధ్యాయులు పకపక నవ్వేరు.

"ఇదొకటి తెచ్చిపెట్టేవు?" అన్నాడు ఇన్స్పెక్టరు.

"దొరగారంటే ఏమిటనుకొంటున్నావు. మన్నెమంతటకి మహారాజాగారన్నమాట" అన్నాడు సింహాద్రిరావు.

"నీకేం మహారాజువి. ఎన్ని అనుభవించాలో అన్నీ అనుభవించు" అన్నాడు ఇన్స్పెక్టరు.

"గుర్రంమీద నేను ఎంతసేపటికి వస్తాను. ఇదిగో ఇలాగ చిటిక వేసేటప్పటికి వచ్చి చేరుకొంటానుట. అంచేత మొదట నువ్వు బయలుదేరు" అన్నాడు సింహాద్రిరావు ఇనస్పెక్టరుతో.

